క్లుప్తంగా

17 రోజుల్లో 'వైఎస్సార్ బీమా'



మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సన్మానిస్తున్న లబ్ధిదారురాలు అగలూరమ్మ

కళ్యాణదుర్గం: రోడ్డు ప్రమాదం జరిగిన 17 రోజుల్లోనే బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా మొత్తాన్ని అందించారు కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు. వివరాలు.. 2023 ఫిబ్రవరి 4న బోరంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కుందుర్పి మండలం కరిగానిపల్లివాసి గొల్ల ఈరన్న మృతి చెందాడు. పోస్టుమార్టం రిపోర్ట్, డెత్ సర్టిఫికెట్, సంబంధిత డాక్యుమెంట్లను వెల్ఫేర్ అసిస్టెంట్ వన్నూరుస్వామికి మహిళా పోలీసు లావణ్య అందజేసి.. నామినీ వివరాలను వైఎస్సార్ బీమా అప్లికేషన్‌లో మార్చి 2 అప్‌లోడ్ చేశారు. పరిశీలించిన ఉన్నతాధికారులు మృతుడి భార్య అగలూరమ్మ అకౌంట్లో రూ.5 లక్షలు జమ చేశారు. 17 రోజుల్లోనే బీమా సొమ్ము రావడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కృషి చేసిన ఎస్‌ఐ సుధాకర్, మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అగలూరమ్మ దుశ్శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యవతమ్మ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగో తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులు 5 వ తరగతి ప్రవేశానికి, 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఇంటర్ ప్రవేశానికి మార్చి 24 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9666594890, 9398556099 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

ఆదాయ వనరులను సమీకరించుకుందాం



బహిరంగ వేలం నిర్వహిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీకి ఆదాయ వనరులను సమీకరించుకుందామని మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు అన్నారు. 2023–24వ ఆర్థిక సంఘానికి సంబంధించి మున్సిపాలిటీ పరిధిలోని సంతలు, బస్టాండ్, లారీ స్టాండ్, రోడ్ మార్జిన్ తదితర ప్రదేశాలపై మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలంలో వారపు సంతను వై.రమేష్ రూ.2.60 లక్షలు, బస్టాండ్‌ను షేక్షావలి రూ.1.58 లక్షలు, లారీ స్టాండ్‌ను రూ.లక్ష్మీనారాయణ రూ.4.30 లక్షలు, రోడ్ మార్జిన్ పి.నాగరాజు రూ.3.31 లక్షలు చొప్పున వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వేలం పాటదారులు పాల్గొన్నారు.

పరామర్శ

కూడేరు: మండలంలోని గొటుకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత రాజశేఖర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి మృతుని భార్య జయమ్మ, కుమారుడు సాయికుమార్‌రెడ్డిని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ నేతలు మదన్‌మోహన్ రెడ్డి, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

కేబుల్ చోరీ

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో వ్యవసాయ మోటారుకు ఉన్న 70 మీటర్ల కేబుల్‌ను గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు బాధిత రైతు ఈరప్ప తెలిపారు. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు కేబుల్‌ను కట్ చేసి చోరీ చేశారన్నారు. దాదాపు రూ. 8 వేలు నష్టపోయానన్నాడు. గతంలో కూడా ఓసారి కేబుల్ చోరీ చేశారన్నారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నాడు.

పశువులకు టీకాలు

బెళుగుప్ప: రైతులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కళ్యాణదుర్గం వెటర్నరీ ఏడీ శ్రీనివాసగుప్తా సూచించారు. మంగళవారం మండలంలోని నక్కలపల్లిలో మండల పశువైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈనెల 31లోగా పశువులకు టీకాలు వేయించాలని ఏడీ సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

కంబదూరు: అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన మేరకు...ఉరవకొండ నుంచి కంబదూరు మీదుగా పావగడకు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లుగా సమాచారం అందుకున్న కంబదూరు ఎస్‌ఐ రాజేష్... వెంటనే పావగడ రహదారిలోని పాత పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 60 ప్యాకెట్లలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం బయటపడింది. వాహనాన్ని సీజ్ చేసి, బియ్యం స్వాధీనం చేసుకున్నారు. బియ్యం తరలిస్తూ పట్టుబడిన ఉరవకొండకు చెందిన మరేష్, సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాగిజావతో సంపూర్ణ ఆరోగ్యం



రాయదుర్గం: విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



గుమ్మఘట్ట: బేలోడు పాఠశాలలో రాగిజావను అందిస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి



కళ్యాణదుర్గం: రాగి జావ చూపుతున్న విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు

- విద్యా వ్యవస్థలో సీఎం విప్లవాత్మక సంస్కరణలు
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: రాగిజావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పౌష్టికాహారాన్ని జగనన్న 'గోరుముద్ద'లో భాగస్వామ్యం చేశారన్నారు. మంగళవారం పట్టణంలోని రాధాకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీబాషా, కౌన్సిలర్ గౌని లావణ్య, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్ మారుతి, ఎంఈఓ నాగమణి, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, నాయకుడు పొరాళ్ల శివ, కౌన్సిలర్లతో కలసి రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. పలు పోషకాలు కలిగిన రాగిజావ (రాగిసరి) ఎముకల దృఢత్వంతో పాటు రక్తహీనత, చెడు కొలెస్ట్రాల్ నియంత్రణకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. చంద్రబాబు హయాంలో ముద్దన్నమే విద్యార్థులకు దిక్కైందని విప్ ఆరోపించారు. ఏడాదికి రూ.450 కోట్లు మాత్రమే మిడ్డే మిల్స్‌కు బాబు ఖర్చుచేస్తే, ఇప్పుడు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రూ.1,824 కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలను అమల్లోకి తీసుకొచ్చి దేశమే ఏపీ వైపు చూసేలా సరికొత్త విధానానికి జగనన్న నాంది పలికారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొంతెం దేవరాజు, శారద, కోఆప్షన్ సభ్యుడు, ఉపాధ్యాయుడు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారలోపాన్ని నివారిద్దాం

గుమ్మఘట్ట: పౌష్టికాహార లోపాన్ని నివారిద్దామని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో భాగంగా మండలంలోని బేలోడు గ్రామంలో మంగళవారం రాగిజావను విద్యార్థులకు అందించారు. ఆయన మాట్లాడుతూ పేదింటి విద్యార్థుల సంక్షేమం కోసం సీఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలను తీసుకువచ్చారని గుర్తుచేశారు. అలాగే మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో నూతనంగా మెనులో ప్రవేశపెట్టిన రాగిజావను ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమేష్‌రెడ్డి, హెచ్ఎం నాగరాజు, నాయకులు కాసీం, జయరామిరెడ్డి, బేలోడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మాల్యం జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన రాగిజావ పంపిణీ కార్యక్రమంలో హెచ్ఎం ఫయాజుద్దీన్, సర్పంచు నరసమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ హుసేన్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండలంలోని రేణుమాకులపల్లి పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ రామాంజనేయులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు.

కూడేరు: జగనన్న గోరుముద్దలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముద్దలాపురంలో వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, ఎంఈఓ చంద్రశేఖర్ విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. వివిధ పాఠశాలల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన రాగిజావ పంపిణీ కార్యక్రమంలో మండల అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రేఖమ్మ, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, పీసీ కమిటీ చైర్మన్లు వీరారెడ్డి, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, హెచ్ఎంలు శ్రీనివాసులు, రామకోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరెడ్డి, తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎంఈఓ మల్లారెడ్డి, సర్పంచ్ పెద్దన్న పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: మండలంలోని చాపిరి జెడ్పీ హైస్కూల్లో మంగళవారం ఎంపీపీ మారుతమ్మ, ఎంఈఓ విజయకుమారి, సర్పంచు హనుమంతప్ప, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, సచివాలయ కన్వీనర్ ఆంజినేయులు రాగిజావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంబదూరు: జగనన్న గోరుముద్దు మెనూలో నూతనంగా ప్రవేశపెట్టిన రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అమలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సాయికృష్ణ, ఎంపీటీసీలు బసప్ప, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వడ్డే చంద్ర, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. సర్పంచు మోనాలిసా, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీటీసీ ముద్దయ్య, ఎంఈఓ ఎర్రిస్వామి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రామాంజనేయులు, హెచ్ఎం సావిత్రి ప్రారంభించారు. రాగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాగిజావ పంపిణీ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శంకర్‌రెడ్డి, ఉపసర్పంచు రామాంజనేయులు, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, హెచ్ఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని ములకలలేడు, పర్లచేడు పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను సచివాలయ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు అందజేశారు. మండల మండల వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో 5,400 మంది విద్యార్థులకు రాగిజావను అందజేసినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు కార్యక్రమంలో ములకలేడు సర్పంచ్ నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. ఈ జెడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, హెచ్ఎం మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు 'ఉగాది' శుభాకాంక్షలు



ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం: నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి 'శోభకృత్' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది రైతులు, ప్రజలకు అన్ని రంగాల్లోనూ శుభాలను చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగు, తాగునీరు, పచ్చని పంటలతో నిత్య వసంతం విరజిల్లేలా భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. పండుగ సందర్భంగా బుధవారం పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వేంకటరమణుడి దేవాలయంలో పంచాగం శ్రవణం ఉంటుందన్నారు. ప్రజలంతా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఉరవకొండ: నియోజకవర్గ ప్రజలకు ఈ శోభకృత్ నామసంవత్సరంలో అంతా మంచే జరగాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఒక ప్రకటనలో నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగాపండాలన్నారు. అన్నీ వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు నిండాలని ఆయన కోరారు.

పాఠశాలలో ఉగాది వేడుకలు

రాయదుర్గం రూరల్: హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే తొలిపండుగ ఉగాది. ఈ పండుగతోనే తెలుగువారి పండుగలు మొదలవుతాయని ప్రధానోపాధ్యాయురాలు పి హేమలత అన్నారు. మండలంలోని చదం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలను నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన అత్యంత పోషకాలతో కూడిన రాగిజావను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే మండలవ్యాప్తంగా పాఠశాలల్లోని విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పదో వార్డులో ట్యాంకును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన లబ్ధిదారులతో మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పదో వార్డు, ఇందిరానగర్‌లో మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బోర్వెల్ సిస్టమ్ వాటర్ ట్యాంకులను సర్పంచ్ మీనుగ లలితమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ఉప సర్పంచ్ వన్నప్ప, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వీరన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజుతో కలసి ఆయన ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో జల జీవన్ మిషన్ ద్వారా రూ.2.80 కోట్లతో ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఇప్పించామని, రూ.కోటి వ్యయంతో 80 ఫిస్టన్ ట్యాంకులను ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే ఉదిరిపికొండ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా రూ.7 కోట్ల వ్యయంతో ఉరవకొండకు తాగునీటిని తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, వైస్ చైర్మన్ సుంకన్న, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, వార్డు సభ్యుడు వాసు, నాయకులు చెంగల మహేష్, గట్టు ఎర్రిస్వామి, అంగదాల అంజి, కాసుల అంజి, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు సాధు కుల్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'ముఖ్యమంత్రి సహాయనిధి'

ఉరవకొండ: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం (సీఎంఆర్‌ఎఫ్) నిరుపేదలకు వరమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం స్థానిక మార్కండేయస్వామి ఆలయం పక్కన ఉన్న మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కూడేరు, ఉరవకొండ, బెళుగుప్ప, విడపనకల్లు మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల విలువైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, వైస్ చైర్మన్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితోనే ఆర్థిక ప్రగతి



మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి



మార్కెట్ యార్డు సిబ్బందిని సన్మానిస్తున్న విప్ కాపు

రాయదుర్గం: స్వయం ఉపాధితోనే ఆర్థిక ప్రగతి సాధ్యమని, ప్రతి మహిళా ఈ దిశగా అడుగులు వేసి అన్నింటా విజయం సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని శాంతినగర్ వద్ద పుర భవనంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు (టైలరింగ్) శిక్షణ కేంద్రాన్ని మంగళవారం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, నాయకుడు పొరాళ్ల శివతో కలసి విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కొంతెం దేవరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ కాపు మాట్లాడారు.. మహిళల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. 30 మందికి మూడు నెలల పాటు తొలిబ్యాచ్‌గా శిక్షణ ఇచ్చేలా వైకేపీ అధికారులు చర్యలు చేపట్టారన్నారు.

ఈ నెల 26 నుంచి ఆసరా పండుగ..

ఈ నెల 26న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా ప్రారంభిస్తారని విప్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వలీబాషా, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు గౌని లావన్య, శారద, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

రాయదుర్గం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడి హోదాలో విప్ కాపు పాల్గొన్నారు. యార్డు చైర్మన్ భోజరాజ్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లాడారు.. మార్కెట్ కమిటీల బలోపేతానికి సీఎం వైస్ జగన్ విశేష కృషి చేస్తున్నారన్నారు. మార్కెట్ పన్ను వసూళ్లలో వంద శాతం దాటడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా యార్డు కార్యదర్శి సునీత, సిబ్బంది, పాలక పక్షం సభ్యులను సత్కరించి విప్ అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం రాయదుర్గం మార్కెట్ యార్డును గ్రేడ్–3 నుంచి గ్రేడ్–2 గా అప్‌గ్రేడ్ చేయించేలా కృషి చేయాలని చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు విప్ కాపు సానుకూలత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, నాయకుడు పొరాళ్ల శివ, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, కౌన్సిలర్లు శారద, గౌని లావణ్య, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

దళితులంటే టీడీపీ నాయకులకు చులకన



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బీటీపీ గోవిందు

రాయదుర్గంటౌన్: తెలుగు దేశం పార్టీకి, చంద్రబాబునాయుడికి దళితులు, బీసీలంటే చాలా చులకన అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బీటీపీ గోవిందు అన్నారు. చంద్రబాబు ప్రోత్సాహంతోనే అసెంబ్లీలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలపై దాడి జరిగిందని, దాడి చేసిన టీడీపీ ఎమ్మెల్యేలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ దళిత నాయకులతో కలసి మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో వైఎస్సార్‌సీపీ దళిత ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై టీడీపీ ఎమ్మెల్యేలు దాడికి పాల్పడడం దుర్మార్గమైన ఘటన అన్నారు. స్పీకర్‌ను అగౌరవపరుస్తూ కాగితాలు విసరడం, అధికార పక్ష ఎమ్మెల్యేలపై దాడులకు పాల్పడడం అనైతికమైన చర్య అని ఆయన మండిపడ్డారు. టీడీపీ తీరుతో అసెంబ్లీ చరిత్రలోనే ఈ ఘటన బ్లాక్ డేగా నిలిచిపోతుందన్నారు. దళితులకు రాజ్యాధికారం కల్పించడం వల్లే.. దళితులంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఉన్నారన్నారు. దీన్ని ప్రతిపక్ష నేత చంద్రబాబు జీర్ణించుకోలేక దళిత ఎమ్మెల్యేలు, అధికారులు, ద్వితీయ శ్రేణి నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో చంద్రబాబు 'దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా' అని ఎద్దేవా చేసిన సందర్భం ప్రజలు మర్చిపోలేదన్నారు. భవిష్యత్‌లో టీడీపీ శాశ్వతంగా కనుమరుగుకావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ మేస్త్రి పెద్ద వన్నూరుస్వామి, ఉడేగోళం సర్పంచ్ ఉలిగప్ప, వైఎస్సార్‌సీపీ దళిత విభాగం నాయకులు రామప్ప, చంద్ర, మద్దానప్ప, అప్పయ్య, సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో పప్పుశనగ కొనుగోలు

కణేకల్లు: రైతులు పండించిన పప్పుశనగను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని కణేకల్లు ఆదర్శభారతి రైతుసేవా సహకార సంఘం ఎండీ కె.మనోహర్, అధ్యక్షుడు కందుకూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. స్థానిక ఏబీ రైతు సేవా సహకార సంఘం వద్ద మంగళవారం పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కణేకల్లులోని నాలుగు ఆర్బీకేలతోపాటు గోపులాపురం, పుల్లంపల్లి, నల్లంపల్లి, పులచెర్ల, యర్రగుంట, జక్కలవడికి, గెనిగెర, మాల్యం, బ్రహ్మసముద్రం, బెణికల్లు, 43ఉడేగోళం ఆర్బీకే పరిధిలో రైతులు పండించిన ప్పుశనగపంటను కొనుగోలు చేసే బాధ్యతను జిల్లా అధికారులు తమకిచ్చారన్నారు. రైతులకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్వింటాల్ పప్పుశనగకు కనీస మద్దతు ధర రూ.5,335 నిర్ణయించారన్నారు. కార్యక్రమంలో కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, నాయకుడు డాక్టర్ సోమన్న, సహకార సంఘం సిబ్బంది సతీష్, రమేష్, బాలు పాల్గొన్నారు.

కన్నవారిని పట్టించుకోని జీవితం వ్యర్థం

రాయదుర్గం రూరల్: తల్లిదండ్రులను పట్టించుకోని వారి జీవితం వ్యర్థమని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు అబ్దుల్ రసూల్ అన్నారు. పట్టణ శివారులోని రామకృష్ణ వృద్ధాశ్రమంలో మంగళవారం ఆయన అధ్యక్షతన వయోవృద్ధుల అవగాహన సదస్సు నిర్వహించారు. చేతికర్రలు, వినికిడి యంత్రం, వీల్‌చైర్ కావాల్సిన వయోవృద్ధులు సచివాలయ సిబ్బంది ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ కొండయ్య, ఎస్‌ఐ సుమన్, పారాలీగల్ వలంటీర్ సత్యనారాయణ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

అక్కమాంబ జాతరకు ఏర్పాట్లు పూర్తి



ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన దృశ్యం

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ప్రాంతానికి తలమానికంగా నిలిచిన అక్కమాంబ జాతరకు ఆలయం సిద్ధమైంది. మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ రాము, మాజీ చైర్మన్ కిరీటి యాదవ్, అక్కమాంబ ఆలయ పూజారుల పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లను పూర్తి చేశారు. వారు మాట్లాడుతూ ఏటా ఉగాది పండుగ మరుసటి రోజు జాతర నిర్వహించడం ఆనవాయితీ. గత ఏడాది కంటే ఈసారి వేల సంఖ్యలో భక్తులు హాజరుకానుండడంతో అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే పానకం బిందెలుతో వచ్చే వారికి, అన్నదానం వంటి వాటికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పలువురు దాతలు భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్నదానం శిబిరాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. కొండపైకి ఎక్కే భక్తుల సౌకర్యార్థం పోలీసు, ఫైర్ సిబ్బంది పలు రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ప్రముఖ పారిశ్రామిక వేత్త బీకే కృష్ణమూర్తి సుమారు 30 వేల మందికి భోజన ఏర్పాట్లు సిద్ధం చేశారు. డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ సీఐ తేజమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టనున్నారు.



జాతరకు ముస్తాబైన ఆలయ ముఖద్వారం



అక్కమాంబ ఆలయ గర్భగుడి